TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-118 | పేజీలు:-4 | బుధవారం 08-04-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD | HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం
# రేవంత్ రెడ్డి భూమిపూజ

- ★సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- ★నూతన హైకోర్టు జోన్--2 భవన నిర్మాణ పనులకు సీజేఐ భూమిపూజ
- ★ఈ కార్యక్రమం లాంఛనం కాదు.. రాజ్యాంగ విధి
- ★కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు సమాంతరంగా సాగడం సరైనదే
- ★తెలంగాణ వచ్చాక దశాబ్ద కలకు కార్యరూపం ఈ భవన నిర్మాణం
- ★రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని అభినందించిన సీజేఐ
- ★కొత్త హైకోర్టు నిర్మాణం ప్రభుత్వానికి గౌరవప్రదమని వెల్లడి
- ★పాల్గొన్న సుప్రీం న్యాయమూర్తులు, హైకోర్టు సీజే జస్టిస్ ఏకే సింగ్
- ★దక్షిణ భారతంలోనే ఉన్న ఏకైక సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రం బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.
- ★ఈ మేరకు రూ.225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.
- ★ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న బాసర ఆలయాన్ని సుమారు 60 వేల చదరపు అడుగుల మేరకు విస్తరించనున్నారు.



దక్షిణ భారతంలోనే ఉన్న ఏకైక సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రం బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ఈ మేరకు రూ.225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న బాసర ఆలయాన్ని సుమారు 60 వేల చదరపు అడుగుల మేరకు విస్తరించనున్నారు. కొత్త ఆలయ శిఖరాలు, మండపాలు, మాడవీధులు, ఇతర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పారతో తవ్వి సీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. మిగతా 2లో


## తులం బంగారం హామీపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు



- తులం బంగారం హామీని త్వరలోనే నెరవేరుస్తామన్న శ్రీధర్ బాబు
- ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని వెల్లడి
- సీఎం, మంత్రుల మధ్య విభేదాల ఉన్నాయనే ప్రచారాన్ని కొట్టిపారేసిన వైనం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ దుమారం కొనసాగుతున్నవేళ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఒక - మిగతా 2 లో

## భారత్ ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ చేస్తే బదులిస్తామంటూ వ్యాఖ్య



- కోల్‌కతాపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బెదిరింపులు
- పశ్చిమ బెంగాల్ ఎన్నికలను అస్థిరపరిచే కుట్రగా అనుమానం
- ఉగ్రవాదులకు నైతిక స్థైర్యం ఇచ్చేందుకే ఈ వ్యాఖ్యలన్న అధికారులు
- ఏ దుస్సాహసానికైనా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసిన భారత్
- కోల్‌కతాను టార్గెట్ చేస్తామన్న పాక్ మంత్రి వ్యాఖ్యలపై భారత ఏజెన్సీల అప్రమత్తం

భారత్ ఏదైనా 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్'కు పాల్పడితే, దానికి కోల్‌కతాలో బదులు తీర్చుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా - మిగతా 2 లో

## రేపే డెడ్‌లైన్ ఒప్పందం చేసుకోకుంటే ఇరాన్‌ను నాశనం చేస్తామన్న ట్రంప్

- ఒప్పందానికి రాకుంటే తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లు, బ్రిడ్జిలను పేల్చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు
- ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇరాన్
- పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ మధ్యవర్తిత్వంతో తెరవెనుక కొనసాగుతున్న చర్చలు
- ఇరాన్‌లో అమెరికా సీక్రెట్ ఆపరేషన్... 'గాడ్ ఈజ్ గుడ్' సందేశంతో గందరగోళం!



2లో

ఇరాన్‌లో కూలిన అమెరికా విమాన సిబ్బంది రెస్క్యూపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు 'గాడ్ ఈజ్ గుడ్' అనే సందేశంతో ఇరాన్ ఉచ్చు పన్నిందని అనుమానం 200 మంది సైనికులతో అత్యంత క్లిష్టమైన రాత్రిపూట ఆపరేషన్ ఇరాన్ దళాలను తప్పుదోవ పట్టించిన సీఐఏ డిసెప్షన్ ఆపరేషన్ ఈ ఆపరేషన్‌లో ఇజ్రాయెల్ కూడా పరిమితంగా సాయం చేసిందని వెల్లడి ఇరాన్ భూభాగంలో కూలిపోయిన అమెరికా ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ యుద్ధ విమాన సిబ్బందిలో ఒకరిని కాపాడిన ఉత్కంఠభరిత ఆపరేషన్ గురించి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన విషయాలు వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఇరాన్ పర్వత ప్రాంతంలో చిక్కుకుపోయిన అధికారి పంపిన "గాడ్ ఈజ్ గుడ్" (దేవుడు గొప్పవాడు) అనే మూడు పదాల రేడియో సందేశం.. తొలుత అమెరికా అధికారుల్లో తీవ్ర

## లియాండర్ పేస్ కు ఎక్స్ కేటగిరీ భద్రత



- బెంగాల్ ఎన్నికల వేళ పేస్ కు ముప్పు ఉందని ఐబీ నివేదిక
- ఇకపై ఇద్దరు భద్రతా సిబ్బంది నిరంతరం ఆయన వెంటే
- బెంగాల్ ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్‌గా పాల్గొననున్న పేస్
- బీజేపీలో చేరిన వెంటనే కేంద్రం నిర్ణయం

భారత టెన్నిస్ దిగ్గజం, ఇటీవల భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరిన లియాండర్ పేస్‌కు కేంద్ర ప్రభుత్వం 'ఎక్స్' కేటగిరీ భద్రతను కల్పించింది. - మిగతా 2 లో

## జలవనరుల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం
# 100 రోజుల యాక్షన్ ప్లాన్

- యాదికి నుంచి నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- తాడిపత్రి నియోజకవర్గంలో నేడు చంద్రబాబు పర్యటన
- నేటి నుంచి జులై 14వ తేదీ వరకు జలవనరుల సంరక్షణ చర్యలు
- నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ



2లో

ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతల అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం ప్రజల భాగస్వామ్యంతో కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే ధ్యేయం జలవనరుల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను యాడికి నుంచి ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఈరోజు అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటిస్తున్నారు. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రైతులు, సాగునీటి సంఘాలతో సమావేశమవుతారు. నేటి నుంచి జులై 14వ తేదీ వరకు జలవనరుల సంరక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టనుంది. నీటి భద్రతలో ప్రజలు, రైతులను భాగస్వాములను చేసేలా రూపకల్పన చేయనున్నారు. జల సంరక్షణకు 60 వేలమంది సాగునీటి సంఘాల సభ్యుల ద్వారా చర్యలు చేపట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వం ఉత్తమ ఫలితాలను రాబట్టింది. భూగర్భ జలమట్టాలను పెంచేందుకు మిషన్ మోడ్‌లో

## పదో తరగతి విద్యార్థులకు 7 మార్కులు కలపాలని ఏపీ ఎస్ఎస్సీ బోర్డు నిర్ణయం


- ప్రశ్నాపత్రాల్లో అస్పష్టంగా ఉన్న ప్రశ్నలు
- హిందీలో 2, ఇంగ్లిష్ సబ్జెక్టులో 5 మార్కులు కలపాలని నిర్ణయం
- ఆ ప్రశ్నలను అటెంప్ట్ చేసిన విద్యార్థులందరికీ కలవనున్న మార్కులు



ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఊరటనిచ్చేలా అదనపు మార్కుల - మిగతా 2 లో

## తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఎండలు

మరికొన్ని చోట్ల పిడుగుల వానలు.



ఎండలు మాడును పగలగొట్టేస్తున్నాయి. బయటకు రావాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మార్చి నెల నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. తాజాగా ఏప్రిల్ లో కూడా ఈ సారి ఎండలు మండిపోనున్నాయని వాతావరణ -



## సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?

రాహుల్ గాంధీ

- కేరళలో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం
- సీఎం విజయన్ పై నిప్పులు చెరిగిన రాహుల్ గాంధీ
- ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని విమర్శ
- కేరళలో బీజేపీ, లెఫ్ట్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపణ
- మోదీని విమర్శిస్తే తనపై కేసులు, విజయన్‌పై ఎందుకు లేవని ప్రశ్న

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు - మిగతా 2 లో

నిజం
దృష్టి తెలుగు న్యూస్
బుధవారం 08-04-2026

# జలవనరుల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం 100 రోజుల యాక్షన్ ప్లాన్

**మొదటిపేజీ తరువాయి –** ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వేసవిలో 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉండేలా కార్యాచరణ చేపట్టారు. సమగ్ర నీటి వినియోగంతో పాటు వీలైనంత ఎక్కువ వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో నీటి అవసరాలు పెరగనున్న నేపథ్యంలో ముందుగానే ప్రభుత్వం సిద్ధమవుతోంది. నీటి వనరులను రియల్ టైమ్‌లో మానిటరింగ్ చేసేందుకు ఇప్పటికే అవేర్ 2.0ను ప్రభుత్వం తీసుకువచ్చింది. రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 6) తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### 100 రోజుల కార్యాచరణ.. సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు

నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

### పక్కా ప్రణాళికతో పనులు.. జులై 14 డెడ్‌లైన్

ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.

ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.

ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు.

ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.

జూలై 10 నుంచి జూలై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ.

ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.

అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో.. భూగర్భ జలాల పెంపే లక్ష్యం

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

పూడికతీత నుంచి వాటర్ బడ్జెట్ వరకు.. చేయాల్సిన పనులివే

ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెళ్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

### కరవు రహిత రాష్ట్రమే ధ్యేయం.. ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి

కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ నేడు హార్టీకల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ–నీవా, గాలేరు–నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. గతేడాది (2024 మే నుంచి 2025 మే వరకు) ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తులం బంగారం హామీపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి –** ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని, మిగిలినవన్నీ ఈ ఐదేళ్ల పదవీ కాలంలోనే నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీని కూడా త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని, వారి జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని మంత్రి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఉంటూ ఆచరణాత్మక పథకాలను రూపొందిస్తోందని, కొద్దిగా ఆలస్యమైనా ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సీఎం ఒక కెప్టెన్‌లా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

# భారత్ ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ చేస్తే బదులిస్తామంటూ వ్యాఖ్య

**మొదటిపేజీ తరువాయి –** ఆసిఫ్ చేసిన సంచలన వ్యాఖ్యలను భారత భద్రతా ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఒకరిపై నెపం మోపి దాడి చేసేందుకు పన్నే కుట్రను 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్'గా వ్యవహరిస్తారు. ఈ నేపథ్యంలో ఆసిఫ్ వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశాలను అధికారులు విశ్లేషిస్తున్నారు. భారత్‌ను దురాక్రమణదారుగా చిత్రీకరించి, తమను తాము రక్షించుకునేందుకే పాక్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తోందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా 'ఆపరేషన్ సిందూర్' తరహాలోనే గట్టిగా బదులిస్తామని ఓ ఉన్నతాధికారి స్పష్టం చేశారు. సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తే, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని, ఉగ్ర స్థావరాలను మూసివేస్తేనే చర్చలు జరుపుతామని భారత్ తేల్చిచెప్పింది. పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను దృష్టిలో ఉంచుకునే ఆసిఫ్ కోల్‌కతాను ప్రస్తావించారని మరో అధికారి అభిప్రాయపడ్డారు. హర్కత్–ఉల్–జిహాద్ ఇస్లామీ (హుజీ), జమాత్–ఉల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్ (జేఎంబీ) వంటి ఉగ్రవాద సంస్థలను రెచ్చగొట్టి, ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే కుట్ర ఇందులో దాగి ఉందని అనుమానిస్తున్నారు. బెంగాల్, అసోం రాష్ట్రాల్లో ఈ సంస్థలు దాడులకు ప్రయత్నిస్తున్నట్లు తమ వద్ద ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని అధికారులు తెలిపారు. భారత్–బంగ్లాదేశ్ మధ్య బలపడుతున్న సంబంధాలు కూడా పాకిస్థాన్‌కు అసహనం కలిగిస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక, భద్రతా సహకారం మెరుగుపడటంతో, పశ్చిమ బెంగాల్ లేదా ఈశాన్య రాష్ట్రాల్లో దాడులు జరిపించి ఆ సంబంధాలను దెబ్బతీయాలని పాక్ ఆశిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యలతో నిర్వీర్యమైన ఉగ్రవాద సంస్థల్లో నైతిక స్థైర్యం నింపేందుకే ఐఎస్ఐ ఇలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌పై దాడిని సాకుగా చూపి, కొత్త ఉగ్రవాదులను రిక్రూట్ చేసుకునే వ్యూహంలో భాగంగానే ఈ బెదిరింపులు చేస్తున్నారని విశ్లేషిస్తున్నారు.

# లియాండర్ పేస్ కు ఎక్స్ కేటగిరీ భద్రత..

**మొదటిపేజీ తరువాయి –** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన భద్రతకు ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో పనిచేసిన పేస్.. వారం క్రితమే ఢిల్లీలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన స్టార్ క్యాంపెయినర్‌గా పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఆయనకు భద్రతాపరమైన ముప్పు ఉందని ఐబీ హెచ్చరించడంతో కేంద్రం వెంటనే స్పందించింది. 'ఎక్స్' కేటగిరీ భద్రత కింద ఇద్దరు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు షిఫ్టుల పద్ధతిలో 24 గంటలూ లియాండర్ పేస్‌కు రక్షణగా ఉంటారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల సమయంలో తరచూ హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటాయి. ఈ నేపథ్యంలో బీజేపీ తరఫున ప్రచార బరిలోకి దిగుతున్న పేస్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం భావించింది. ముఖ్యంగా కోల్‌కతా వంటి పట్టణ ప్రాంతాల్లో లియాండర్ పేస్‌కు ఉన్న క్రీడాకారుడి ఇమేజ్‌ను ఓట్లుగా మలచుకోవాలని కమలం పార్టీ వ్యూహరచన చేస్తోంది. అయితే, రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆయనకు భద్రత కల్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# పదో తరగతి విద్యార్థులకు 7 మార్కులు కలపాలని ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి –** కేటాయింపుపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రశ్నాపత్రాల్లో దొర్లిన సాంకేతిక పొరపాట్లు, అస్పష్టంగా ఉన్న ప్రశ్నల వల్ల విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ఎస్ఎస్‌సీ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. బోర్డు నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం, హిందీ సబ్జెక్టులో సందిగ్ధంగా ఉన్న ప్రశ్నల కారణంగా 2 మార్కులు, ఇంగ్లిష్ సబ్జెక్టులో తలెత్తిన లోపాల వల్ల 5 మార్కులు.. మొత్తంగా 7 మార్కులను అదనంగా కలపనున్నారు. ప్రశ్నలు స్పష్టంగా లేని చోట వాటిని అటెంప్ట్ చేసిన విద్యార్థులందరికీ ఈ మార్కులు లభిస్తాయి. ఇది విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగడమే కాకుండా, మెరుగైన గ్రేడింగ్ సాధించడానికి దోహదపడనుంది. అయితే, మరో మూడు ప్రశ్నలపై తల్లిదండ్రులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, వాటిలో ఎలాంటి తప్పులు లేవని బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటికే డీఈవోలకు, మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు ఈ అదనపు మార్కుల కేటాయింపుపై బోర్డు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.

# సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?

**మొదటిపేజీ తరువాయి –** గుప్పించారు. విజయన్ ఏమీ దైవాంశ సంభూతుడు కాదని, ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని అన్నారు. త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన రాహుల్.. కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయని, కానీ సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదని రాహుల్ నిలదీశారు. ఈ పరిణామం బీజేపీ, లెఫ్ట్ నేతల మధ్య ఉన్న రాజకీయ ఒప్పందాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు. కేరళ పర్యటనల్లో ప్రధాని మోదీ మతపరమైన అంశాలు మాట్లాడతారని, కానీ శబరిమల స్మగ్లింగ్ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. వామపక్షాలకు సహాయం చేసేందుకే మోదీ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం విజయన్ ఫొటోలతో ఉన్న పోస్టర్లను ప్రస్తావిస్తూ, పాలన అంతా ఒక్కరే చేస్తున్నారనే అభిప్రాయాన్ని కల్పించడం రాజకీయ అహంకారమని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ తరహా ఏకవ్యక్తి నాయకత్వం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మల పాలనలో కనిపిస్తుందని అన్నారు. కేరళలో పాలన సాగించేందుకు విజయన్ ఒక్కరే సమర్థుడని ప్రచారం చేసుకోవడం ప్రజలను అవమానించడమేనని రాహుల్ అన్నారు. వినయం, ప్రజల సానుభూతి ఉన్న ఎందరో నాయకులు రాష్ట్రంలో ఉన్నారని, ప్రజాస్వామ్య నాయకత్వానికి అణకువ అవసరమని హితవు పలికారు. కేరళలో అసలైన పోరాటం యూడీఎఫ్‌కు, బీజేపీ–ఎల్‌డీఎఫ్ కూటమికి మధ్యేనని ఆయన స్పష్టం చేశారు.

# రేపే డెడ్‌లైన్ ఒప్పందం చేసుకోకుంటే ఇరాన్‌ను నాశనం చేస్తామన్న ట్రంప్

**మొదటిపేజీ తరువాయి –** గందరగోళానికి, ఆందోళనకు కారణమైందని ఆయన తెలిపారు. అమెరికా బలగాలను ఉచ్చులోకి లాగేందుకు ఇరాన్ దళాలే ఈ నకిలీ సిగ్నల్స్ పంపుతున్నాయని వారు అనుమానించినట్లు యాక్సియోస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ వివరించారు. విమానం నుంచి బయటకు దూకిన తర్వాత గాయపడిన వెపన్స్ సిస్టమ్స్ ఆఫీసర్ పర్వత ప్రాంతంలో ఒక పగులులో దాక్కుని 24 గంటలకు పైగా ప్రాణాలతో నిలిచారు. అతని కోసం వేలాది మంది ఇరాన్ సైనికులు, స్థానిక పౌరులు గాలిస్తున్నారని, పట్టిచ్చిన వారికి బహుమతులు కూడా ప్రకటించారని ట్రంప్ చెప్పారు. ఈ నేపథ్యంలో, సుమారు 200 మంది ప్రత్యేక దళాలతో అమెరికా అత్యంత సాహసోపేతమైన రాత్రిపూట రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. "ఆ రేడియో సందేశం ఒక ముస్లిం మాట్లాడినట్లుగా అనిపించింది" అని ట్రంప్ అన్నారు. అయితే, ఆ అధికారికి దైవభక్తి ఎక్కువని, అందుకే అలా అని ఉండవచ్చని తర్వాత అధికారులు స్పష్టం చేశారు. దీంతో అతనిని ఇరాన్ దళాలు బంధించి, తప్పుడు సంకేతాలు పంపుతున్నాయనే అనుమానాలు తొలగిపోయాయి. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో సీఐఏ చేపట్టిన డిసెప్షన్ ఆపరేషన్ కీలకపాత్ర పోషించింది. ఆ అధికారి దొరికాడని, అతడిని భూమార్గంలో తరలిస్తున్నారని ఇరాన్‌లో తప్పుడు సమాచారాన్ని సీఐఏ ప్రచారం చేసింది. దీంతో ఇరాన్ దళాలు తప్పుదోవ పట్టి, అసలు ప్రదేశం నుంచి దృష్టి మరల్చాయి. అదే సమయంలో, చిక్కుకుపోయిన అధికారి తన ఆచూకీ బయటపడకుండా ఉండేందుకు బీకాన్‌ను పరిమితంగా వాడుతూ, ఒక సురక్షిత ఎన్‌క్రిప్టెడ్ పరికరం ద్వారా అమెరికా దళాలతో సమన్వయం చేసుకున్నాడు. ఈ ఆపరేషన్‌లో ఇజ్రాయెల్ కూడా పరిమితంగా సహాయపడిందని ట్రంప్ వెల్లడించారు. రెస్క్యూ ప్రదేశం వైపు వస్తున్న ఇరాన్ దళాలను నెమ్మదింపజేయడానికి ఇజ్రాయెల్ వైమానిక దళం ఒక దాడి చేసిందని, అలాగే ఇరాన్ సైనిక కదలికలపై సమాచారాన్ని అందించిందని ఆయన తెలిపారు. పూర్తి సమాచారం అందిన తర్వాత తాను రెస్క్యూ మిషన్‌కు అధికారం ఇచ్చానని, ఆపరేషన్ విజయవంతమైనట్లు ట్రూత్ సోషల్‌లో ధ్రువీకరించానని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌తో ఒప్పందం కుదరకపోతే అక్కడున్న ప్రతీదాన్నీ పేల్చేస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక జారీ చేశారు. కాల్పుల విరమణ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం లక్ష్యంగా పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ మధ్యవర్తిత్వంతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గల్ఫ్ ప్రాంతంలో కలకలం రేపింది. మంగళవారం నాటికి ఒప్పందం జరగకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన అల్టిమేటం ఇచ్చారు. "మంగళవారం ఇరాన్‌లో పవర్ ప్లాంట్లు, బ్రిడ్జిల దినోత్సవం అవుతుంది. హర్మూజ్ జలసంధిని తెరవండి, లేదంటే నరకంలో బతుకుతారు. చూస్తూ ఉండండి!" అంటూ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో తీవ్ర పదజాలంతో పోస్ట్ చేశారు. ఇరాన్ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. పాలనతో విసిగిపోయిన ఇరాన్ పౌరులు తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే ఇలాంటి చర్యలను సమర్థిస్తారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదేశాలతో ట్రంప్ అమెరికాను సజీవ నరకంలోకి లాగుతున్నారని ఆరోపించారు. ఈ ప్రమాదకరమైన ఆటను ఆపాలని హెచ్చరించారు. మరోవైపు, తెరవెనుక దౌత్యపరమైన చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికా రాయబారులు జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్కాఫ్ ఇరాన్ విదేశాంగ మంత్రితో నేరుగా టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే, మంగళవారం గడువు సమీపిస్తున్నా చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన నెలకొంది.

# తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఎండలు..

### మరికొన్ని చోట్ల పిడుగుల వానలు..

**మొదటిపేజీ తరువాయి –** శాఖ తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు చేరులో నమోదవుతున్నాయి. అటు ఏపీలోని ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.3, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 41.8, వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో 41.5, కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 41.3, చిత్తూరు జిల్లా పలమనేరు, ప్రకాశం జిల్లా చెరువు కొమ్ముపాలెంలో 40.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే సమయంలో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ కోస్తాంధ్ర – పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. రాయలసీమ పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో సోమ, మంగళవారాల్లో.. మేఘావృతమైన వాతావరణంతో పిడుగులతో వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం పోలవరం జిల్లా చింతూరు, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో వడగాలుల ప్రభావం ఉందంటోంది. అటు తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో వర్షం కురిసే అవకాశం వుందని వాతావరణ కేంద్రం తెలిపింది. మేడ్చల్, ఘట్‌కేసర్, యాదాద్రి, సిద్దిపేట, జనగాం, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాల, హన్మకొండ ప్రాంతాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురవడానికి అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. పలు జిల్లాలకు అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసారు. అలాగే హైదరాబాద్ లోని ఉప్పల్, లింగంపల్లి, కాప్రా, నాగోల్, వనస్థలిపురం, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని సూచించింది. కాగా నిన్న కామారెడ్డి, సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్ వంటి ప్రాంతాల్లో భారీ వాన కురిసింది. నార్త్ హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా అక్కడక్కడా జల్లులు కురిసినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

# బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**మొదటిపేజీ తరువాయి –** వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారువేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పనులు ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక బాసర ఆలయానికి మంచి రోజులు వచ్చాయని వేద పండితులు ఈ సందర్భంగా సీఎం ఆశీర్వదించారు. బాసర అమ్మవారు సీఎం రేవంత్ రెడ్డిని తన కుమారుడు రూపంలో ఆశీర్వదించిందని పేద పండితులు అభిప్రాయపడ్డారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు జీ నగేష్ , శాసనసభ్యులు రామారావు పటేల్ మహేశ్వర్ రెడ్డి, బుజ్జి పటేల్ కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీహరి రావు ఇంద్రకరణ్ రెడ్డి నారాయణ రావు పటేల్, గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బాసర పర్యటన మొదలైంది. ముందుగా బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం రేవంత్ రెడ్డి దంపతులు తమ మనవడు రియాన్ష్ అలియాస్ రుద్ర దేవ్‌కు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్ ముఖ్యమంత్రి మనుమడికి పలక బలపం తో అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు దీవెనలు అందించారు. కుమార్తె నైమిశా రెడ్డి దంపతులు సహా మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జు పటేల్ తదితరులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.హైకోర్టు జోన్--2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్. చిత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్.రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు ఒకే లక్ష్యంతో పనిచేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నిర్మించే నూతన హైకోర్టు జోన్--2 భవన నిర్మాణ పనులకు ఆదివారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్వీ భట్టి, జస్టిస్ అలోక్ అరాధే, హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్‌తో కలసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం సీజేఐ మాట్లాడారు. ఈ కార్యక్రమం లాంఛనం కాదని.. రాజ్యాంగ విధి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దశాబ్ద కల కార్యరూపం దాలుస్తోందని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వ సహకారం అభినందనీయమన్నారు. మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి..: 'న్యాయవ్యవస్థలో నా సుదీర్ఘ వృత్తి జీవితంలో నేను ఒకటి నమ్ముతాను. ప్రతి కార్యానికి మూడు దశలు ఉంటాయి. ప్రారంభం ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది. మధ్యభాగం పట్టుదలను ప్రదర్శిస్తుంది. ముగింపు వాగ్దానం నెరవేరిందా లేదా అనేది తెలియజేస్తుంది. ప్రజలంతా న్యాయపీఠం, చిహ్నం, కార్యకలాపాలను మాత్రమే చూస్తారు. అదే మనకు కనిపించే న్యాయవ్యవస్థ. కానీ ప్రతి కోర్టు గది వెనుక దాన్ని నడిపించే ఓ ప్రపంచం ఉంటుంది. అక్కడే న్యాయమూర్తులు నివసిస్తారు.. శిక్షణ పొందుతారు.. తీర్పులు భద్రపరుస్తారు.. ఈరోజు దానికి మనం పునాది వేస్తున్నాం. మనం ఇక్కడికి రావడం లాంఛనం కాదు.. రాజ్యాంగ విధి. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలన్న సూత్రాన్ని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. ప్రతి రాష్ట్రంలో ఓ హైకోర్టు ఏర్పాటు చట్టపరమైన అవసరమే కాకుండా గణతంత్ర రాజ్య నిబద్ధతగా ఎప్పుడూ భావిస్తాను. అలాంటి నిబద్ధతకు.. అందుకు ఆధారమైన మౌలిక సదుపాయాలు ఉన్నంత వరకే అర్థం ఉంటుంది. అది లేకుంటే కేవలం కాగితాల్లోనే మిగిలిపోతుంది. తెలంగాణలో అది నిర్దిష్ట రూపాన్ని సంతరించుకుంటోంది. జోన్--1లో పనులు చురుగ్గా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ భవనాలు ఓపక్క రూపుదిద్దుకుంటుండగానే జోన్--2 మొదలవుతోంది. న్యాయవ్యవస్థ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. అది సరైనదే. ప్రస్తుత భవనం చారిత్రాక కట్టడం అయినప్పటికీ ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదు. రాబోయే వందేళ్ల అవసరాలు తీర్చే మౌలిక సదుపాయాలను కల్పించడం ఓ లక్ష్యం మాత్రమే కాదు.. తప్పనిసరి. కోర్టు గదులతోపాటు జోన్--2 కూడా అంతే ముఖ్యం. చెట్టులో మనకు కొమ్మలు, ఎత్తు మాత్రమే కనిపిస్తాయి. కానీ తుపాను వచ్చినప్పుడు వేర్లు మాత్రమే దాన్ని కాపాడతాయి. జోన్--2 న్యాయవ్యవస్థకు వేర్లలాంటిది'అని పేర్కొన్నారు. 'హైకోర్టు రోజువారీ కార్యకలాపాలు తన నియంత్రణలో లేని ఏర్పాట్లపై ఆధారపడి ఉంటుంది. ఈ 100 ఎకరాల ప్రాంగణం ఆ పరిస్థితిని మారుస్తుంది. సంస్థాగత స్వయం సమృద్ధిని సిద్ధాంతం నుంచి ఆచరణలోకి తీసుకొచ్చినప్పుడు అది ఇలానే కనిపిస్తుంది. ఇక్కడ నిర్మించబోయే ఆడిటోరియంలో న్యాయవ్యవస్థకు శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించడం శుభ పరిణామం. సెంట్రల్ రికార్డ్ రూమ్.. తీర్పులను భద్రపర్చడం అత్యంత ప్రాధాన్యం. ప్రస్తుత హైకోర్టులో 2009లో చోటుచేసుకున్న ఓ అగ్నిప్రమాదం కొత్త భవన నిర్మాణానికి బీజం వేసింది. ఫుల్ కోర్టు ఆమోదం, హైకోర్టు చీఫ్ జస్టిస్‌ల ప్రస్తావనతో రాష్ట్రాలు న్యాయ వ్యవస్థకు సదుపాయాల కల్పనకు ముందు వస్తున్నాయి. అత్యంత అవశ్యకం అని గుర్తిస్తున్నాయి. ఇది గొప్ప విషయం. రూ. 2,583 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వ సహకారాన్ని అభినందిస్తున్నా. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ ఒకే లక్ష్యంతో పనిచేస్తే రాజ్యాంగం నిజంగా సజీవంగా నిలుస్తుంది.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్



# పారమిత విద్యాసంస్థలలో విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం

### ఘనంగా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అవార్డుల ప్రధానోత్సవం

కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఏప్రిల్ 7 నిజం న్యూస్:** స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ లో 2025–26 విద్యాసంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన 'ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసనం' (పి.బి.ఎల్) అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసనం (పి. బి. ఎల్) అనేది పారమిత పాఠశాలల్లో అమలు చేయబడుతున్న ఒక సంవత్సరం పాటు కొనసాగే పూర్తిస్థాయి, సమగ్రమైన, వినూత్నమైన, బాలల కేంద్రీకృత, పరిశోధన ఆధారిత పాఠ్యప్రణాళిక. అర్థవంతమైన అభ్యసనం ద్వారా పిల్లలను తీర్చిదిద్దడంలో ఇది అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటి. పారమిత పాఠశాలలు తమ వార్షిక పి.బి.ఎల్. అవార్డుల ప్రధానోత్సవాన్ని ఈరోజు నిర్వహించి, విజేతలను సత్కరించారు. పి. బి. యల్. ఫైనల్ ఎగ్జిబిషన్‌లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 200 మంది విద్యార్థులతో కూడిన 80 ఉత్తమ ఇన్నోవేటివ్ గ్రూప్ల ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి.




పరిశోధన, సామాజిక శాస్త్రాల అనుసంధానం, మరియు సేకరణ వంటి వివిధ విభాగాల్లో ఈ ప్రాజెక్టులు విద్యార్థుల నైపుణ్యాలను, జ్ఞానాన్ని, మరియు ప్రతిభను చాటి చెప్పాయి. ప్రముఖ విద్యాసంస్థల నుండి వచ్చిన ప్రొఫెసర్ల బృందం ఈ ప్రాజెక్టులను మూల్యాంకనం చేసింది. ప్రతి తరగతి నుండి మొదటి మూడు ప్రాజెక్టులను మొత్తం 60 మంది విద్యార్థులతో కూడిన 12 ప్రాజెక్టులను వారి సృజనాత్మక విధానం, అత్యుత్తమ పనితీరు, మరియు వినూత్న పరిష్కారాల ఆధారంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు విజేతలకు అవార్డులు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ద్వారా పారమిత పాఠశాల తమ విద్యార్థులకు పరిశోధన ఆధారిత విద్యను అందిస్తోందని, ఇది ప్రస్తుత సామాజిక సవాళ్లకు వినూత్నమైన పరిష్కారాలను కనుగొనడానికి వారిని సిద్ధం చేస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసన ద్వారా గత 10 సంవత్సరాలుగా దాదాపు 30 వేలకు పైగా విద్యార్థులు మరియు 500 కు పైగా ఉపాధ్యాయులు ప్రయోజనం పొందారని పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీకర్, బాలాజీ, ప్రశాంత్, గోపీకృష్ణ, పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పి.బి.ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ ఇంటి నిర్మాణాలంటు జరిమానాలు వేసి మున్సిపల్ సిబ్బంది వసూలు చేస్తున్న టాక్స్ ల గురించి

### ఈరోజు స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన గాజులరామారంలోని వల్లభ బాయ్ పటేల్ నగర్ అసోసియేషన్ సభ్యులు

**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 7:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అనేక ప్రాంతాలలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వారు వివిధ ప్రాంతాలలో గత 20 సంవత్సరాల క్రితం జిహెచ్ఎంసి నుండి అన్ని నిర్మాణ అనుమతులు పొంది నిర్మించుకున్న ఇళ్లకు ప్రస్తుతం మున్సిపల్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, అనధికార నిర్మాణం అంటూ జరిమాణాల పేరుతో వేల రూపాయలు మున్సిపల్ సిబ్బంది వసూలు చేస్తున్నారని ఇంటి యజమానులు ఈ స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వారు ఎదుర్కొంటున్న ఈ సమస్యల గురించి విన్నవించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని వివిధ బస్తీలు కాలనీలలో అప్పటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) అధికారుల తో అన్ని నిర్మాణ అనుమతులు పొంది నిర్మించుకున్న ఇళ్లకు వెళ్లి ఇష్టారీతిన వసూలు చేస్తున్న ప్రాపర్టీ టాక్స్ మరియు అనధికార నిర్మాణాలంటూ ఇంటి యజమానులను మున్సిపల్ సిబ్బంది వెళ్లి బలవంతంగా వసూలు చేయడం మంచిది కాదని,తక్షణమే వాటిని సవరించాలని కోరుతూ, తాను తక్షణమే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతానని, అదేవిధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తానని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేర రహిత సమాజం కోసం పటిష్టమైన చర్యలు..సీపీ అంబర్ కిషోర్ ఝా

### పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష
### వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు

రామగుండం, **ఏప్రిల్ 7 నిజం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో నేర నియంత్రణ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సదస్సులో పెండింగ్ కేసులు,నిందితుల అరెస్టులు,దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఇప్పటివరకు నమోదైన కేసులు,పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు.దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ,కేసుల ఛేదనపై సమీక్షిస్తూ,నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలన్నారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు.చోరీలు జరిగే




ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు,వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలన్నారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్–అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు.మహిళలు,చిన్నారులు,వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని పేర్కొన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.నేర రహిత సమాజం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు,ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# మౌనిక సదుపాయాల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ నీ కలిసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్: బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7:** టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై మంగళవారం సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన నీ కలిశారు. నిరుపేదలను నివసిస్తున్న బస్తీలతోపాటు మధ్యతరగతి ప్రజల ఆవాసాల్లోను కొన్ని ప్రాంతాల్లో రహదారులు డ్రైనేజీ తాగునీటి వ్యవస్థలు సరిగాలేవని ఆయా ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేయాలని కమిషనర్ను కోరారు. వీటితోపాటు బస్తిలో ఉన్న ఖాళీ స్థలాల్లో కమ్యూనిటీ హాల్స్ ను నిర్మించి స్థానిక ప్రజలకు మహిళా సంఘాలకు అందజేయాలని సూచించారు. గతంలో ప్రారంభమై కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రారంభం కావాల్సి ఉన్న పనులను ప్రారంభించాలని రమేష్ సృజన కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన షెడ్డు నిర్మాణ కార్మికుని కుటుంబ సభ్యులకు న్యాయం చేసినబిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి


**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 7:** కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ లో నివాసం ఉంటూ రోజు లాగా పటాన్ చెరువు నియోజకవర్గం పాశంమైలారం ఇండస్ట్రీ ఏరియాలో షెడ్ నిర్మాణ పనిచేస్తుండగా కార్మికుడు భగవాన్ అనే కార్మికుడు ప్రమాదవశాత్తు భగవాన్ షెడ్డు మూడో అంతస్తు పై నుంచి కింద పడిపోవడం జరిగింది.. అతని తలకి గట్టిగా తగలడంతో వెంటనే అక్కడ ఉన్న మేనేజ్ మెంట్ స్పందించి మల్లారెడ్డి హాస్పిటల్ లో జాయిన్ చేసి మూడు రోజుల నిమిత్తం చికిత్స పొందుతూ భగవాన్ అనే కార్మికుడు చనిపోవడం జరిగింది.. అతనికి భార్య ఒక పాప ఒక బాబు ఉన్నారు.. ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఎవరు లేరు చిన్న వయసులో చనిపోవడం శోకసంద్రంలో కుటుంబ సభ్యులు మునిగిపోయారు, ఆ తర్వాత ఆ కుటుంబ సభ్యులకి తగిన న్యాయం జరగాలని ఆ కుటుంబానికి సంబంధించిన ఒక కార్మికుడు ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయ వద్దకు వెళ్లి ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన కంపెనీ యొక్క యజమాన్యం దగ్గరికి వెళ్లి భగవాన్ అనే కార్మికుడు చనిపోవడం జరిగింది.. ఆ కుటుంబానికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని మేనేజ్ మెంట్ తో మాట్లాడి ఎలాగైనా కుటుంబానికి 7,50,000/–ఏడు లక్షల యాభై వేల రూపాయలు చెక్కు రూపంలో కుటుంబానికి అందివ్వడం జరిగింది... భగవాన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు..

# తమిళనాడు లో లాకప్ డెత్ కేసు దేశావ్యాప్త సంచలనం.

### పోలీస్ లు కు ఉరిశిక్ష అనేది సామాన్య ప్రజలు ఊహించని పరిణామం.



**నిజం న్యూస్ హైదరాబాద్ , ఏప్రిల్ 7:** కానిస్టేబుల్ రేవతి మేడం ప్రశ్నించే గొంతుక ల ప్రతిధ్వని గా జరిగిన దారుణం ను మనస్సాక్షి గా కోర్టు దృష్టి కి తీసుకెళ్ళటం మానవ సంబంధం లు చట్టం సంకెళ్లు కంటే విశాలం అని నిరూపించింది. ఈ సందర్భంగా ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు ఆమె ఎదుర్కొని నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆమె ఉన్నత వ్యక్తిత్వం. సత్తానకుళం కేసు లో సామాన్యుడు కు న్యాయం జరగటం మన అంబేద్కర్ రాజ్యాంగం కు గొప్ప విజయం. ఒక సత్యం నిలబెట్టుటకు ఎందరో మానసిక, శారీరక కష్టాలు ఎదుర్కొనే క్రమంలో వారందరికీ, ప్రధానం గా హెడ్ కానిస్టేబుల్ రేవతి మేడం రాబోయే తరాలుకు ఒక రోల్ మోడల్.


रजिस्ट्री सं॰ डी॰ एल॰—(एन)04/0007/2003—26 REGISTERED NO. DL—(N)04/0007/2003—26

भारत का राजपत्र
The Gazette of India

सी.जी.-डी.एल.-अ.-06042026-271593
CG-DL-E-06042026-271593

असाधारण
EXTRAORDINARY
भाग II — खण्ड 1
PART II — Section 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY

सं॰ 12] नई दिल्ली, सोमवार, अप्रैल 06, 2026/चैत्र 16, 1948 (शक)
No. 12] NEW DELHI, MONDAY, APRIL 06, 2026/CHAITRA 16, 1948 (Saka)

इस भाग में भिन्न पृष्ठ संख्या दी जाती है जिससे कि यह अलग संकलन के रूप में रखा जा सके।
Separate paging is given to this Part in order that it may be filed as a separate compilation.

MINISTRY OF LAW AND JUSTICE
(Legislative Department)

*New Delhi, the 6th April, 2026/Chaitra 16, 1948 (Saka)*

The Following Act of Parliament received the assent of the President on the 6th April, 2026 and is hereby published for general information:—

THE ANDHRA PRADESH REORGANISATION (AMENDMENT) ACT, 2026

No. 7 of 2026

[*6th April*, 2026.]

An Act further to amend the Andhra Pradesh Reorganisation Act, 2014.

Be it enacted by Parliament in the Seventy-seventh Year of the Republic of India as follows:—

1. (*1*) This Act may be called the Andhra Pradesh Reorganisation (Amendment) Act, 2026. — Short title and commencement.
(*2*) It shall be deemed to have come into force on the 2nd day of June, 2024.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం, 2026 ప్రకారం, 2014 నాటి ప్రధాన చట్టంలోని సెక్షన్ 5ను సవరిస్తూ అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన రాజధానిగా అధికారికంగా ఖరారు చేశారు. ఈ సవరణ చట్టం జూన్ 2, 2024 నుండి అమలులోకి వచ్చినట్లుగా పరిగణించబడుతుంది మరియు ఇందులో 'అమరావతి' అంటే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఊరాజ=ఙూ) చట్టం, 2014 కింద నోటిఫై చేయబడిన రాజధాని నగర ప్రాంతాలని స్పష్టం చేశారు. భారత రాష్ట్రపతి ఏప్రిల్ 6, 2026న ఈ చట్టానికి ఆమోదం తెలపగా, భారత ప్రభుత్వ గెజిట్ ద్వారా దీనిని ప్రచురించారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులకు మార్గదర్శకత్వంపై రెండు రోజుల మేధోమథన సదస్సు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7:** "జేఎన్‌టీయూహెచ్ అనుబంధ, అనుసంధాన కళాశాలల ద్వారా తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులకు మార్గదర్శకత్వం" అనే అంశంపై రెండు రోజుల మేధోమథన సదస్సు ఏప్రిల్ 9, 10, 2026 తేదీలలో కూకట్‌పల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లోని యూజీసీ ఆడిటోరియంలో నిర్వహించబడుతుంది. ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో, తెలంగాణ ప్రభుత్వ సాంకేతిక విద్యా శాఖ, జేఎన్‌టీయూహెచ్ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ప్రభుత్వ కార్యదర్శి (విద్యాశాఖ) డా.హెగితా రాణా ఐఏఎస్, సాంకేతిక, కళాశాల విద్య కమిషనర్ ఏ. శ్రీదేవసేన ఐఏఎస్ గౌరవ అతిథిగా విచ్చేస్తారు. తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ ప్రారంభ సమావేశంలో జేఎన్‌టీయూహెచ్ వైస్–ఛాన్సలర్ డా. టి. కిషన్ కుమార్ రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి ప్రసంగాలు కూడా ఉంటాయి. జేఎన్‌టీయూహెచ్ సంస్థల ద్వారా నిర్మాణాత్మక మార్గదర్శకత్వం అందించడం ద్వారా పాలిటెక్నిక్ కళాశాలల్లో సాంకేతిక విద్య నాణ్యతను పెంచడమే ఈ వర్క్‌షాప్ యొక్క ప్రాథమిక లక్ష్యం. విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ఇంటర్న్‌షిప్‌లకు సౌకర్యం కల్పించడం, పాలిటెక్నిక్ పాఠ్యప్రణాళికలను విశ్వవిద్యాలయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చడం వంటివి ప్రధానంగా దృష్టి సారించే అంశాలు. జేఎన్‌టీయూహెచ్–అనుబంధ సంస్థలలో పాలిటెక్నిక్ విద్యార్థులు అధునాతన ప్రయోగశాలలను వినియోగించుకోవడానికి, ప్రాజెక్టులను చేపట్టడానికి, మరియు ఇంటర్న్‌షిప్‌లలో పాల్గొనడానికి వీలు కల్పించే ఒక నిర్మాణాత్మక మార్గదర్శక నమూనాను ఏర్పాటు చేయడం ఈ వర్క్‌షాప్‌లోని ఒక ముఖ్యమైన విశేషం. శిక్షణ, పరిశోధన సహకారాలు, అర్హత మెరుగుదల కార్యక్రమాల ద్వారా అధ్యాపకులకు మద్దతు ఇవ్వడం కూడా ఈ చొరవ యొక్క లక్ష్యం. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, స్టార్టప్ అనుభవం, ఫలితాధారిత విద్యా పద్ధతులపై దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళికలను ఖరారు చేయడానికి మార్గదర్శకులు మార్గదర్శకత్వం పొందుతున్న సంస్థల మధ్య సవివరమైన చర్చలు జరుగుతాయి. తెలంగాణలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలన్నింటిలో నిరంతర నాణ్యతా మెరుగుదల, పరిశ్రమల అనుసంధానం, విద్యాపరమైన శ్రేష్ఠతకు ప్రాధాన్యతనిస్తూ, దీర్ఘకాలిక సహకారానికి ఈ వర్క్‌షాప్ ఒక మార్గసూచిని ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రంలో సాంకేతిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలోనూ, డిప్లొమా విద్యార్థులలో నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల సంస్కృతిని పెంపొందించడంలోనూ ఈ చొరవ ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్, జల వనరుల ఆచార్యులు మరియు అంతర్గత నాణ్యత హామీ విభాగం (ౠూజ) డైరెక్టర్ డాక్టర్ వీ. ఎ. ూ. ూ. గిరిధర్; అలాగే సమన్వయకర్తలుగా జూజు ఆచార్యులు (జీమీఖ౧ ఖజజుూ౧) డాక్టర్ ఖ. ూ. సుప్రీతి, ఆచార్యులు మరియు ూజ/ూ విభాగం సమన్వయకర్త (జీమీఖ౧) డాక్టర్ దీ. క్రాంతి కిరణ్, మరియు ఆచార్యులు ఙూజజు (జీమీఖ౧, హైదరాబాద్) డాక్టర్ ఖ. వసంత్ కుమార్ నిర్వహించనున్నారు.

# కెపిహెచ్ బి ఏడవ ఫేస్ లోని గీతాంజలి మోడల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7:** కూకట్పల్లి కేపీహెచ్ బి కాలనీ గీతాంజలి మోడల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ లు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రవిబాబు మాట్లాడుతూ మా స్కూల్లో ఎటువంటి సెలబ్రేషన్స్ ఉన్న వాటిని తూచ తప్పకుండా నిర్వహిస్తుంటాము అలాగే విద్యార్థులకు క్రమశిక్షణ తల్లిదండ్రులతోటి అలాగే గురువులు, పెద్దలు తోటి ఎలా నడుచుకోవాలో టీచర్స్ ఎంతో బాధ్యతగా చెప్పడం జరుగుతున్నది అలాగే ఈరోజు గ్రాడ్యుయేషన్ డే సందర్భముగా సెలబ్రేషన్స్ జరుపుతున్నాము ఈ సెలబ్రేషన్ లో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఆహ్వానించి విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెమొంట్ అందజేయడం జరిగినది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# జేఎన్టీయూలో బాంబు కలకలం, ఈమెయిల్ ద్వారా బీసీకి బెదిరింపులు





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7:** బాంబు బెదిరింపు ఇ–మెయిల్‌కు ప్రతిస్పందనగా, విశ్వవిద్యాలయ అధికారులు వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించారు. ముందుజాగ్రత్త చర్యగా, ప్రామాణిక కార్యాచరణ విధానం (ూూా) ప్రకారం, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ బాంబ్ స్క్వాడ్ అధికారులు క్యాంపస్‌కు చేరుకుని, కార్యాలయాలు, హాస్టళ్లు ఇతర వసతి గృహాలతో సహా క్యాంపస్‌లోని అన్ని సౌకర్యాలపై తనిఖీ, సోదాలు శానిటైజేషన్ కార్యకలాపాలను నిర్వహించారు. పోలీసు అధికారులు మరియు బాంబ్ స్క్వాడ్ అధికారులు జె.ఎన్. ఆడిటోరియంను శానిటైజ్ చేసి, విద్యార్థులు సిబ్బందికి వసతి కల్పించారు. కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, రితిరాజ్ ఐపీఎస్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి శానిటైజేషన్ కార్యకలాపాలను సమన్వయం చేశారు. ఈ పరిస్థితిని సృష్టించిన బాధ్యులపై చట్ట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని రితిరాజ్ హామీ ఇచ్చారు. ఇలాంటి పరిస్థితులలో క్యాంపస్ కోసం ఒక ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని ఏర్పాటు చేయడానికి సురక్షితమైన, సజావైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ఈ సంఘటన ఒక అవకాశాన్ని కూడా కల్పించింది. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు చెందిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఎస్. రవి సైబర్ భద్రత మరియు సైబర్ ముప్పులపై ఒక అవగాహన మరియు సంభాషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హేతుబద్ధంగా ఆలోచించడం, సంఘటనలను సైబర్ క్రైమ్ విభాగానికి త్వరితగతిన నివేదించడం ద్వారా సైబర్ నేరాలను ఎలా నివారించవచ్చో ఆయన సలహా ఇచ్చారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ '1930' సమాచారాన్ని విద్యార్థులకు, సిబ్బందికి తెలియజేశారు.

# మూసాపేట్లోని సిగ్నల్ దగ్గర పాదచర్ల వంతెనను పరిశీలించిన కాంగ్రెస్ లీడర్ తోమ వేణు




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7:** మూసాపేట్ సిగ్నల్ వద్ద ఉన్న పాదచారుల వాక్‌వేలో లిఫ్ట్ ఏర్పాటు కోసం ప్రజల నుంచి వచ్చిన వినతిపై మంగళవారం స్థల పరిశీలన నిర్వహించబడింది. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ సమక్షంలో జరిగిన ఈ పరిశీలనలో, అక్కడ లిఫ్ట్ ఏర్పాటు కోసం ఇప్పటికే ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి, త్వరితగతిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం వృద్ధులు, మోకాళ్ల నొప్పితో బాధపడుతున్న వారు, దివ్యాంగులు మెట్ల ద్వారా ప్రయాణించడం కష్టంగా ఉన్న నేపథ్యంలో, 10––15 రోజుల్లో లిఫ్ట్ పనులు పూర్తిచేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఆ ప్రాంతంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, మళ్లీ చెత్త పేరుకుపోకుండా వాచ్‌మెన్‌లను నియమించనున్నారు. రాత్రి సమయంలో కూడా ప్రజలు సురక్షితంగా ఉపయోగించుకునేలా వాక్‌వేలో లైట్లు ఏర్పాటు చేయబడతాయి. తూము వేణు దృష్టిలోకి వచ్చిన ప్రతి సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులను అమలు చేయడం జరుగుతోంది. ఆయన నాయకత్వంలో ఈ పనులు సమర్థంగా పూర్తయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయి.

# మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా మన శంకరవరప్రసాద్ గారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి నుంచి వస్తున్న సినిమా కావడంతో పాటూ చిరంజీవితో అనిల్ చేస్తున్న మొదటి మూవీ కావడంతో ఈ మూవీపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్న చిరూ, అనిల్ ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా అనిల్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే చిరంజీవి సరసన ఏకంగా లేడీ సూపర్ స్టార్ నయనతారను హీరోయిన్ గా ఎంపిక చేసిన అనిల్, ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ తో క్యామియో రోల్ చేయిస్తున్నారు. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారని తెలిసనప్పటి నుంచి ఈ మూవీపై ఆడియన్స్ కు ఎగ్జైట్‌మెంట్ బాగా పెరిగింది. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు శంషాబాద్ లో జరుగుతున్న షూటింగ్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న మన శంకరవరప్రసాద్ గారు 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తి కాగా, రీసెంట్ గానే తాజా షెడ్యూల్ లో విక్టరీ వెంకటేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శంషాబాద్ లోని రాజ్ ప్యాలెస్ లో జరుగుతుండగా, శనివారం రోజు చిరంజీవి, వెంకటేష్ తో కాంబినేషన్ సీన్ ను షూట్ చేశారని, మన శంకరవరప్రసాద్ గారులో ఈ ఎపిసోడ్ మెయిన్ హైలైట్ గా నిలవనుందని యూనిట్ సభ్యులు చెప్తున్నారు. టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్.. మీసాల పిల్ల సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి రీసెంట్ గా మీసాల పిల్ల అనే ఫస్ట్ లిరికల్ రిలీజవగా, ఆ సాంగ్ కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీసాల పిల్ల సాంగ్ ఆల్రెడీ 50 మిలియన్ల వ్యూస్ ను దాటి దేశవ్యాప్తంగా రికార్డు సృష్టించింది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సాంగ్ లో చిరంజీవి తన సిగ్నేచర్ మూమెంట్స్ తో పాటూ మంచి ఎక్స్‌ప్రెషన్స్, ఎనర్జిటిక్ డ్యాన్సులతో ఆడియన్స్ ను అలరించారు.



# ఆ ఫాలోయింగ్ వెనుక కారణమేంటి?

అయితే ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడానికి చాలానే టైమ్ పడుతుంది.

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం బాగా ఎక్కువైపోయింది. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు వయసుతో సంబంధం లేకుండా సోషల్ మీడియాను వాడుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో సోషల్ మీడియా మాధ్యమాన్ని వాడుతూ టెక్నికల్ గా అప్డేట్ అవుతున్నారు. కాలంతో పాటూ మనం కూడా మారాలని అందరూ ప్రయత్నిస్తుండగా, సెలబ్రిటీలు కూడా సోషల్ మీడియా ద్వారానే తమకు సంబంధించిన అప్డేట్స్ ను అందిస్తూ అభిమానులకు టచ్ లో ఉంటున్నారు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా దాన్ని వెంటనే సంచలనం చేస్తూ నెట్టింట వైరల్ చేస్తుంటారు నెటిజన్లు. ఇప్పుడు అలాంటి ఓ విషయాన్నే నెటిజన్లు పసిగట్టారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రీసెంట్ గా ఒకరినొకరు ఇన్‌స్టా లో ఫాలో అవడం మొదలుపెట్టారనే విషయాన్ని నెటిజన్లు గుర్తించగా, ఈ న్యూస్ ఫ్యాన్స్ లో సెన్సేషన్ ను సృష్టించింది. దీంతో సందీప్, రామ్ చరణ్ కలయికలో త్వరలోనే సినిమా వస్తుందని, బహుశా అందుకే వీరిద్దరూ ఒకరినొకరు ఇప్పుడు ఫాలో అవుతున్నారని అంటూ ఎవరి వార్తలు వారు సృష్టిస్తున్నారు. అయితే వీరిద్దరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని గతంలోనే వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరూ ఇలా ఇన్‌స్టాలో ఫాలో అవుతుండటం ఆ వార్తలకు ఆజ్యం పోస్తుంది. మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే! పలు సినిమాలతో చరణ్, సందీప్ బిజీ అయితే ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడానికి చాలానే టైమ్ పడుతుంది. ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న గ్లోబల్ స్టార్ చరణ్, ఆ తర్వాత సుకుమార్ తో కలిసి సినిమా చేయనున్నారు. ఆ సినిమా పూర్తవడానికి బాగానే టైమ్ పడుతుంది. మరోవైపు సందీప్ కూడా ప్రభాస్ తో స్పిరిట్ చేయాలి, ఆ తర్వాత యానిమల్ పార్క్ చేయాల్సి ఉంది. ఈ రెండింటికీ సందీప్ కు కూడా టైమ్ పట్టనుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా సెట్ అయినా అది సెట్స్ పైకి వెళ్లడానికి మాత్రం ఇంకా టైముంది.

# టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్..




ఇండస్ట్రీకి ఎక్కువ శాతం మంది ఎంట్రీ ఇచ్చేదే సరైన గుర్తింపు కోసం. డబ్బులు వచ్చే పనులు ఎన్ని ఉన్నా కూడా ఇండస్ట్రీ వైపు ఆసక్తి చూపుతున్నారు అంటే ఖచ్చితంగా ఫేమ్ గురించి ఆలోచిస్తున్నారు అని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అలానే యాక్టింగ్ మీద విపరీతమైన ప్యాషన్ తో కూడా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చే వాళ్ళు ఉన్నారు. అయితే వాళ్లలో కొంతమంది సక్సెస్ అవుతారు. ఇంకొంతమంది సక్సెస్ కోసం ట్రై చేస్తూనే ఉంటారు. కేవలం ఒక లాంగ్వేజ్ లోనే సినిమాలు చేయడం కాకుండా మిగతా లాంగ్వేజ్ లో కూడా రాణించిన హీరోయిన్లు ఉన్నారు.అలా తెలుగులో 'ఈ రోజుల్లో' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఆనంది. ఆ తరువాత తమిళ్ సినిమాల్లోనే మంచి గుర్తింపు సాధించుకుంది. వెట్రి మారన్, మారి సెల్వరాజ్ వంటి దర్శకుల తో కూడా పనిచేసింది తెలుగు హీరోయిన్ ఆనంది. అలానే చాలామంది బాలీవుడ్ ఇండస్ట్రీలో పరిచయం అవుతూ తెలుగులో తమను తాము ప్రూవ్ చేసుకోవాలి అనే ఉద్దేశంతో తెలుగు సినిమాలు కూడా చేస్తారు.కానీ అన్నిసార్లు అది వర్కౌట్ కాదు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు బాలీవుడ్ లో కంగనా రనౌత్ కు ఏ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా తెలుగులో అప్పుడు ఊహించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అందుకనే తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఎక్కువగా నిలబడలేకపోయారు కంగనా. ఇక ప్రస్తుతం మాత్రం ఏ లాంగ్వేజ్ లో సినిమా చేసినా అన్ని భాషలకి రీచ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే! ఎన్నో అద్భుతమైన సినిమాలతో విపరీతమైన గుర్తింపు సాధించుకున్న బిపాసా బసు. జయంత్ సి దర్శకత్వంలో వచ్చిన టక్కరి దొంగ సినిమాలో మహేష్ బాబు సరసన కనిపించింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా ఊహించిన సక్సెస్ సాధించలేకపోయింది. మల్లీశ్వరి సినిమాలో వెంకటేష్ సరసన కత్రినా కైఫ్ నటించారు. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా మంచి సక్సెస్ కూడా సాధించింది. కానీ ఆ తర్వాత తెలుగులో అల్లరి పిడుగు సినిమా చేసింది కానీ డిజాస్టర్ గా నిలిచింది. దీంతో ఆమె మళ్ళీ తెలుగులో సినిమాలు చేయలేదు కత్రినా. బాలీవుడ్ లో మంచి గుర్తింపు సాధించుకుంది స్నేహ ఉల్లాల్. తెలుగులో కరుణాకర్ దర్శకత్వంలో వచ్చిన ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద సక్సెస్ అయింది ఆ తర్వాత వచ్చిన సినిమాలేవి పెద్దగా ఆకట్టుకోలేదు. పెద్దితో చిన్నప్పటి కల నెరవేరింది బాలీవుడ్ లో గుర్తింపు తెచ్చుకొని తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ప్రస్తుతం సినిమాలు చేస్తుంది నిధి అగర్వాల్. ఇస్మార్ట్ శంకర్ సినిమా మినహాయిస్తే తెలుగులో ఈమెకు కూడా ఊహించిన రేంజ్ లో సక్సెస్ రాలేదు. ప్రస్తుతం రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో వేచి చూడాలి. సోనాక్షి సిన్హా గురించి ప్రత్యేకించి పరిచయాలు అవసరం లేదు. కాస్ట్యూమ్ డిజైనర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె దబాంగ్ సినిమాతో విపరీతమైన గుర్తింపు సాధించుకుంది. ఇదే సినిమాను తెలుగులో గబ్బర్ సింగ్ పేరుతో కూడా రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే సోనాక్షి జటాధర సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా కంప్లీట్ డిజాస్టర్ గా మారిపోయింది. నవంబర్ 7న విడుదలైన ఈ సినిమా గురించి ఎక్కడా కూడా పాజిటివ్ టాక్ వినిపించడం లేదు. ఇక మళ్లీ తెలుగులో మరోసారి తను ప్రయత్నిస్తుందా, లేకపోతే వదిలేస్తుందా అనేది చూడాలి.

**అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది.**

# విజయ్ తో పెళ్లి.. ఎట్టకేలకు రష్మిక ఓపెన్ అయిందిగా!

రీసెంట్ గా ఓ యూట్యూబ్ ఛానల్ చిట్ చాట్ లో నేషనల్ క్రష్ పాల్గొనగా.. పలువురు అడిగిన ప్రశ్నలకు ఇంట్రెస్టింగ్ ఆన్సర్లు ఇచ్చారు.



**టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నలకు ఇటీవల ఎంగేజ్మెంట్ జరిగినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.**





కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో అక్టోబర్ 3వ తేదీన సింపుల్ గా నిశ్చితార్థ వేడుకలు జరుపుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇరువైపుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఫ్యాన్స్.. అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారోనని.. ఎక్కడ చేసుకుంటారోనని.. ఎప్పుడు ప్రకటిస్తారోనని వెయిట్ చేస్తున్నారు. మ్యారేజ్ కోసం రకరకాల వార్తలు వస్తున్నా.. అటు విజయ్ గానీ.. ఇటు రష్మిక గానీ స్పందించలేదు. కానీ తాజాగా ఓ చిట్ చాట్ లో ఓపెనయ్యారు నేషనల్ క్రష్. హిట్ తో సెకెండ్ ఇన్నింగ్స్ సాధ్యమేనా? రీసెంట్ గా ఓ యూట్యూబ్ ఛానల్ చిట్ చాట్ లో నేషనల్ క్రష్ పాల్గొనగా.. పలువురు అడిగిన ప్రశ్నలకు ఇంట్రెస్టింగ్ ఆన్సర్లు ఇచ్చారు. ఆ సమయంలో తన లైఫ్ పార్ట్నర్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక ఫ్యాన్ కోరగా.. రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తానని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కావాలని అన్నారు. తనను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి అయ్యి ఉండాలని, ప్రతి విషయాన్ని తనవైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలని చెప్పారు. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని కోరుకుంటున్నట్లు చెప్పారు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, తన కోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలని తెలిపిన రష్మిక.. అలాంటి భాగస్వామి కోసం తాను ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. అప్పుడే మరో అభిమాని.. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారని.. పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారని అడగ్గా.. రష్మిక ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చారు. డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తానని, ఎందుకంటే తనకు నరుటో పాత్ర చాలా ఇష్టమని తెలిపారు. పెళ్లి అంటే విజయ్ ను చేసుకుంటానని చెప్పారు. దీంతో అక్కడ ఉన్న ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. అప్పుడు రష్మిక కూడా నవ్వుతూ తనకు విషెస్ చెప్పిన వారిందరికీ థాంక్స్ చెప్పారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎట్టకేలకు అమ్మడు ఓపెన్ అయ్యారుగా అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. వచ్చే ఫిబ్రవరిలో విజయ్, రష్మిక పెళ్లి చేసుకుంటారని అనేక మంది అంచనా వేస్తున్నారు. రాజస్థాన్ లోని ఉదయ్ పుర్ లో వివాహం చేసుకోనున్నారని అంటున్నారు. మరి అందులో నిజమెంత అనేది వేచి చూడాలి.



# ఫ్యాన్స్ ప్రేమకు అర్థం అదే.. 'ఆంధ్రా కింగ్ తాలూకా'పై రామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

"ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూనే ఉన్నాను. ఈ సినిమా ఆ క్వశ్చన్‌కు ఆన్సర్ ఇస్తుందని నమ్ముతున్నాను.

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అప్ కమింగ్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' ప్రమోషన్లలో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ సినిమా నవంబర్ 28న రిలీజ్‌కు రెడీ అవుతుండటంతో, రామ్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఈ క్రమంలో, రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు.. 'ఫ్యాన్స్' అనే కాన్సెప్ట్ గురించి రామ్ చాలా లోతుగా, ఇంట్రెస్టింగ్‌గా మాట్లాడాడు. ఇంటర్వ్యూలో యాంకర్.. "తెలుగు అభిమానులది పిచ్చి ప్రేమ. టీజర్‌లో మీరు రామ్‌లా కాకుండా, ఒక వీరాభిమానిలా కనిపించారు. ఆ పాత్రలోకి వెళ్లడానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?" అని ప్రశ్నించారు. దీనికి రామ్ చాలా బ్యూటిఫుల్‌గా ఆన్సర్ ఇచ్చాడు. "ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి, కథ విన్నాక ఆ క్యారెక్టర్ కోసం హోంవర్క్ చేయడం. రెండోది, మన మైండ్‌లో ఎప్పటినుంచో నడుస్తున్న ఒక ఆలోచనకు.. ఆన్సర్ ఇచ్చేలా ఒక కథ దొరకడం. ఈ సినిమా రెండో రకం" అని రామ్ చెప్పాడు. హిట్ తో సెకెండ్ ఇన్నింగ్స్ సాధ్యమేనా? ఫ్యాన్స్ గురించి వివరిస్తూ.. "ఒక స్టార్‌కి, ఫ్యాన్‌కి మధ్య ఉండే ఆ బాండ్ బయటివాళ్లకు ఎప్పటికీ అర్థం కాదు. నాకు ఎప్పుడూ ఆ క్వశ్చన్ ఉండేది. అసలు ఏ సంబంధం లేని బంధం ఇది. వాళ్లను ఎప్పుడూ కలవలేదు, కానీ ఎప్పటినుంచో తెలిసిన ఫీలింగ్ ఉంటుంది. వాళ్ల కోసం మనం ఏం చేశాం? వాట్ ఇస్ దట్ బాండ్?" అని రామ్ అన్నాడు. "ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూనే ఉన్నాను. ఈ సినిమా ఆ క్వశ్చన్‌కు ఆన్సర్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఆ ఎమోషన్‌ను, ఆ రిలేషన్‌ను ఈ సినిమా చాలా బ్యూటిఫుల్‌గా చూపించబోతోంది" అని రామ్ తెలిపాడు. ఇంతకుముందు ఫ్యాన్ బేస్డ్ సినిమాలు వచ్చినా, అవి వేరేలా ఉన్నాయని అభిప్రాయపడ్డాడు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు "ఇప్పటిదాకా ఫ్యాన్ గురించి వచ్చిన సినిమాల్లో.. ఆ రిలేషన్‌షిప్‌ను ఎవరూ సరిగ్గా ఎక్స్‌ప్లోర్ చేయలేదు. ఎక్కడో ఫ్యాన్‌ను విలన్‌గా చూపించారు, లేదంటే ఫ్రెండ్‌షిప్‌గా చూపించారు. కానీ, ఒక స్టార్‌కి, ఫ్యాన్‌కి మధ్య ఉండే ఆ 'ప్యూర్ రిలేషన్' గురించి ఎవరూ చెప్పలేదు. అది ప్రపంచంలోనే వన్ ఆఫ్ ది మోస్ట్ బ్యూటిఫుల్ రిలేషన్, కానీ చాలా మందికి అది అర్థం కాదు" అని రామ్ అన్నాడు. ఆ ప్రేమ గురించి ఇంకా చెప్తూ.. "అది ఒక 'అన్‌కండిషనల్ లవ్'. నేను అతని కోసం ఇది చేస్తున్నానని ఆ హీరోకి తెలియకపోయినా, నేను ఉన్నానన్న విషయం అతనికి తెలియకపోయినా.. ఫ్యాన్ ఆ హీరో కోసం ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. ఇంతకంటే గొప్ప ప్రేమ ఈ ప్రపంచంలో ఏముంటుంది? ఇంత బ్యూటిఫుల్ ఎమోషన్‌ను ఇప్పటిదాకా ఎందుకు ఎవరూ ఎక్స్‌ప్లోర్ చేయలేదా అని నాకు ఆశ్చర్యంగా అనిపించింది. ఈ కథ వినగానే, ఇదే మనం చెప్పాలనుకుంది అని వెంటనే కనెక్ట్ అయ్యాను" అని రామ్ ముగించాడు.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.